యోగా చేస్తున్న ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్


గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఉపాధి పని ప్రదేశంలో యోగా చేస్తున్న ఎంపీడీవో రాములు నాయక్, కూలీలు

భూదాన్‌పోచంపల్లిలో యోగా చేస్తున్న విద్యార్థులు

జిల్లా కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు


యోగా చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్‌లు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యాదాద్రి జిల్లాలో అంతర్జాతీయ యోగాడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లాల్లోని మండలాలతోపాటు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు యోగాసనాలు వేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో యోగాలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు. విద్యార్థులు


యోగాలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు విద్యార్థులు


ట్రినిటీ హైస్కూల్‌లో యోగా విన్యాసాలు వేస్తున్న విద్యార్థులు

చౌటుప్పల్ : యోగా విన్యాసాలు ప్రదర్శిస్తున్న దివీస్ పరిశ్రమ ఉద్యోగులు

ఆత్మకూరు(ఎం) : ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో యోగా చేస్తున్న మహిళలు

రామన్నపేట కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి శిలిష

స్వామివారి సేవలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

యాదగిరిగుట్ట, జూన్ 21: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సేవలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు. శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ రీతిలో వారికి ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు, వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా ఆలయ డీఈవో దోర్బల భాస్కర్ శర్మ స్వామి ప్రసాదంతోపాటు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, బీసీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి పి. యాదయ్య, తహసీల్దార్ గణేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల సదస్సును జయప్రదం చేయండి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 21 : ఈ నెల 23న భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలోని జీబీఆర్ గార్డెన్‌లో నిర్వహించే గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల సదస్సును జయప్రదం చేయాలని గొర్రెల, మేకల పెంపందార్ల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ అన్నారు. శనివారం జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దేశ్‌ముఖి గ్రామంలో జీఎంపీఎస్ సదస్సు కరపత్రం ఆవిష్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

★రూ. 999/- లకే 1 గజం భూమి. మహాగని మొక్కలతో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ NIMZ దగ్గరలో 10 సంవత్సరాలలో లక్షల్లో రాబడి, స్పాట్ రిజి॥, BT రోడ్. 8500664291.
NT-Prasad

★ఫ్యూచర్ సిటీ, 4th సిటీగా శ్రీశైలం హైవే మహేశ్వరం టౌన్, విప్రో సెజ్ దగ్గర ప్లాట్లు కలవు. నూతన వెంచర్ 100 గజాలు రూ. 10 లక్షలు, R1 జోన్. Cont: 8008091512.
NT-Prasad

డాక్యుమెంట్ పోయినది

★శ్రీరాముల లక్ష్మీనారాయణ, తండ్రి: లేట్ రామస్వామి, నివాసం: కొరటికల్ గ్రామం, ఆత్మకూర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా అను నేను, మోత్కూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ జరిగిన నా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1040/1996, తేది: 16-11-1996 ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఆత్మకూర్ గ్రామానికి బస్సులో ప్రయాణిస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9550641860.
NT-347062

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
సంప్రదించవలసిన చిరునామా:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(పాత బస్టాండ్ పక్కన), నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

జయశంకర్ సార్ పోరాటం మరువం

జయశంకర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జయశంకర్ సార్ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

భువనగిరి అర్బన్, జూన్ 21: ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితం అంకితం ఇచ్చారని బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఏవీ.కిరణ్‌కుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతిని పట్టణ పరిధిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని రాష్ట్ర ప్రజలు మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా అజీముద్దీన్, ఖాజం, ఇస్మాయిల్, ముజీబ్, అంజద్, శివకుమార్, పెంట నితీశ్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్, జూన్ 21 : తంగడపల్లిలో శనివారం తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల, మున్సిపాలిటీ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, అల్మాస్‌పేట కృష్ణ, చిన్నం బాలరాజు, తాడూరి పరమేశ్, మెట్టు మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి, జూన్ 21: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతిని శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నవీన్‌కుమార్, భాస్కర్‌నాయక్, సాయి, కృష్ణ, రాజేశ్ తదితరులున్నారు.

నేషనల్ పంచాయతీ అవార్డ్స్ పై అవగాహన

రాజాపేట, జూన్ 21 : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల అధ్యక్షతన నేషనల్ పంచాయతీ అవార్డ్స్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభివృద్ధి నిర్వహణ, గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, మండల విద్యాధికారి చందా రమేశ్, ఐసీడీఎస్, సీడీపీవో స్వరాజ్యం, ఎస్సై అనిల్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, ఏపీవో కరుణాకర్, ఏఈ వో ఆంజనేయులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

యాదగిరిగుట్ట, జూన్ 21: దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్ అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మహేందర్ అన్నారు. శనివారం పట్టణంలో 23న చలో రాజ్‌భవన్ ముట్టికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులు, మావోయిస్టులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్ ముట్టడిని చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేశ్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు, గోపగాని రాజు, ఏఐవైఎఫ్ నాయకులు నర్సింహ్మ, పాకలపాటి రాజు, కంబాల రాజు, సంగి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు సరికాదు

మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు నవీన్‌కుమార్

తుర్కపల్లి, జూన్ 21: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై విమర్శలు చేయడం సరైందికాదని మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు, వాసాలమర్రి మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఐలయ్యలు ఈ నెల 19న వాసాలమర్రి సభలో మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రి గ్రామంలో ఇండ్లు అన్నింటిని కూల్చివేసి గ్రామాన్ని వల్లకాడుచేశాడని విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవపట్టించాలని చూడడం సరైందికాదన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గ్రామ మౌలిక వసతుల కోసం 59.25 కోట్లు మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమచేశారన్నారు. గ్రామాభివృద్ధి కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి ఇచ్చారని 481 నూతన గృహాల నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ తదితర వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేశారని తాత్కాలిక పునరావృతం కోసం పలుగుల మైసమ్మ ఆలయం వద్ద స్థలాన్ని సిద్ధం చేశారన్నారు. రూ. 3.5 కోట్లతో పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రం, గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులు ప్రారంభించి అంగన్‌వాడీ ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు పూర్తి చేశారని అన్నారు. పాఠశాల భవనాలు స్లాబ్‌లెవెల్ వరకు వచ్చాయని ప్రభుత్వ మారడంతో భవన నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాలు పట్టించుకోలేదన్నారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్యలు కక్ష్యపూరితంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూడు వందల ఇండ్లు కూల్చారని అబద్ధపు ప్రచారం చేయడం కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్‌పార్టీని బద్నాంచేసే కుట్ర అన్నారు. గ్రామంలో 481 మంది లబ్ధిదారులుండగా 227 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసి పత్రాలు పంపిణీ చేశారని అన్నారు. లబ్ధిదారులందరికీ ఇండ్ల మంజూరు పత్రాలు అందించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, భాస్కర్‌నాయక్, రాజేశ్‌నాయక్, కృష్ణ, సాయి, యాదగిరి తదితరులున్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 21 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామం 80 సర్వే నెంబర్లలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం 80 సర్వే నెంబర్లలో గ్రామస్తులు గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు, గ్రామస్తులు మాట్లాడుతూ జలాల్‌పూర్ గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని, ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత 70 సంవత్సరాల నుంచి 80 సర్వే నెంబర్లలో భూమి కబ్జాలో ఉండి సాగు చేసుకుని జీవిస్తున్నామని గ్రామంలో ఉన్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చాక, మిగతా భూమిని వేరే వారికి ఇవ్వాలని అన్నారు. ఇటీవల 80 సర్వేనెంబర్ భూమిలో ఐదు ఎకరాలను మార్కెట్ యార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు పోలీసుల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని, బెదిరింపులు చేసిన పోరాటాలు ఆగవని, గ్రామంలో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమిస్తామని నాయకులు తెలిపారు. స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి, ఎం ఆర్ ఐ గుత్తా వెంకట్‌రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని, ఆందోళనకారులను శాంతింపచేసేందుకు ప్రయత్నించారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాలకూర్ల ఆగయ్యగౌడ్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, శివాజీ, గుండ్ల దర్శన్, గుండ్ల భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.